www.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

సంపుటి : 01 | సంచిక : 10 (కాంప్లిమెంటరీ కాపీ) | శుక్రవారం | 12.04.2024



# మాహే.. రంజాన్




రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పర్వదినాన్ని గురువారం ఉమ్మడి వరంగల్ జిల్లాలో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. రంజాన్ మాసం ప్రారంభం నుంచి నెల రోజు పాటు ఉపవాస దీక్షలు ఉన్న ముస్లింలు పండుగ సందర్భంగా గురువారం మసీదులు , ఈద్గాలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఆ తర్వాత వారి పెద్దల సమాధుల వద్దకు వెళ్లి నివాళులర్పించారు. అనంతరం ఇండ్లకు చేరుకుని బంధు, మిత్రులతో కలిసి విందు భోజనాలు చేశారు.

- మన చౌరాస్తా ప్రతినిధి, జనగామ



# కావ్య నజీరుద్దీన్ నాన్‌లోకల్

- నేను స్థానికుడి.. అందుబాటులో ఉంటా..
- వరంగల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి అరూరి



**హనుమకొండ, మన చౌరాస్తా :** వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్న ఎండీ కావ్య నజీరుద్దీన్ గుంటూరు వాసి అని, నేను పక్కా లోకల్ అని వరంగల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి అరూరి రమేశ్ అన్నారు. హనుమకొండ లోని ఓ ఫంక్షన్ హాల్‌లో వరంగల్, మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అరూరి మాట్లాడారు. కడియం శ్రీహరి కడుపులో కత్తులు పెట్టుకుని.. విషాన్ని నింపుకుని కౌగిలించుకునే మనస్తత్వమున్న మహానుభావుడని ఎద్దేవా చేశారు. తాటికొండ రాజయ్య, దయాకర్ రావు, తాను బీఆర్ఎస్ పార్టీ నుంచి వెళ్లిపోవాలని కడియం ఎన్నో కుట్రలు చేశారన్నారు. తనకు టికెట్ రావొద్దని ఎన్నో ప్రయత్నాలు చేసింది శ్రీహరి అని స్పష్టం చేశారు. ఎన్నో పదవులు అనుభవించిన కడియం పార్టీ ఎందుకు మారారో చెప్పాలన్నారు. 40 ఏండ్ల నుంచి ఎస్సీలను అణగదొక్కుతూ ఆగం చేసిన వ్యక్తి కడియం అని ఆరోపించారు. ఇన్ని రోజులు కడియం పెత్తనం.. ఇప్పటిన ◌ంచి బిడ్డ పెత్తనమా...? మాలాంటి వారికి రిజర్వేషన్ ఫలాలు అందకూడదా అంటూ నిలదీశారు. పార్టీ మారిన శ్రీహరికి ప్రజలే బుద్ధి చెప్పాలన్నారు. మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఆధరణ లేదన్నారు. దేశం డెవలప్ కావాలంటే మోడీ రావాలన్నారు. మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి సీతారాం నాయక్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో తాము ఎంత పని చేసినా.. చివరకు ఉద్యమ ద్రోహుల పార్టీగా మారిందని అన్నారు. మానుకోటలో జగన్ ను రప్పించిన వారి కుటుంబానికి టికెట్లు ఇచ్చి తనను అవమానించారన్నారు. కేసీఆర్ మీద కోపంతోనే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓట్లు వేశారని.. ఇప్పుడు అంతా మోదీ వైపు చూస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పాలనలో పూర్తిగా విఫలమైందన్నారు. మోడీ భద్రాచలంలో అడుగుపెట్టాలని తాము కోరినట్లు వివరించారు. మోడీ ప్రచారానికి వస్తే పూర్తి సీట్లు బీజేపీ కైవసం చేసుకుంటుందని అన్నారు.

## బీజేపీతోనే దేశాభివృద్ధి

దేశాభివృద్ధి, సమైక్యత కోసం బీజేపీకి ఓటు వేయాలని వరంగల్ బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ అన్నారు. గురువారం హంటర్ రోడ్ లోని వేద బాంకెట్ హాల్ లో మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్ రావు, పార్లమెంటు ప్రభారి మురళీధర్ గౌడ్ , మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి అజ్మీరా సీతారాం నాయక్ వరంగల్ తూర్పు నియోజకవర్గ నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, హన్మకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షులు రావు పద్మ, గంట రవి కుమార్ మాజీ ఎంపీ చాడ సురేష్ రెడ్డి తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.



## మిత్రుడి కుటుంబానికి చేయూత

**నర్సంపేట, మన చౌరాస్తా :** నర్సంపేట పట్టణంలోని వల్లభ్ నగర్ కు చెందిన టెక్నికల్ అసిస్టెంట్ భాషిపాక నాగార్జున ఇటీవల మరణించగా అతడి స్నేహితులు బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. ఉపాధి హామీ పథకం టీఏ నాగార్జున గుండెపోటుతో మరణించారు. కాగా అతడితో కలిసి చదువుకున్న పదో తరగతి, డిగ్రీ స్నేహితులు కలిసి మృతుడి భార్యకు రూ.35 వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో రవి, సదానందం, హుస్సేన్, నరేష్, బంగారి, మధుసూదన్, పురుషోత్తం, రాజు, సాగర్ తదితరులు పాల్గొన్నారు.



**జనగామ పట్టణంలో జరిగిన రంజాన్ వేడుకల్లో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరెడ్డి పాల్గొన్నారు. గురువారం ఈద్గా ముస్లింలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి శుభాకాంక్షలు తెలిపారు.**

WANTED విలేకరులు కావలెను

www.manachourasta.com

మన చౌరాస్తా

The Complete News way




'మన చౌరాస్తా' తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తి స్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'మన చౌరాస్తా' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9676400812

Local News



# రైతులకు కాంగ్రెస్ అండ

## డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి

**జనగామ, మన చౌరాస్తా :** రైతులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని డీసీసీ ప్రెసిడెంట్ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. జనగామ జిల్లా కేంద్రంలోని వ్యవసాయ గ్రీన్ మార్కెట్ ను గురువారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. రైతులకు మద్దతు ధర ప్రకటించడం లేదని, రైతుల పట్ల మార్కెట్ అధికారులు వ్యవహరిస్తున్న తీరు సరిగా లేదని, వెంటనే చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు సూచించారు. ఈ సందర్భంగా రైతుల కష్టసుఖాలను అడిగి తెలుసుకున్న కొమ్మూరి వారికి ఏ కష్టం వచ్చినా అండగా తానున్నానని హామీ ఇచ్చారు. ఆయన వెంట పార్లమెంట్ ఎన్నికల నియోజకవర్గ ఇంచార్జి భవాని రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పిన్నింటి నారాయణ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బనుక శివరాజ్, కొమురవెల్లి దేవస్థాన చైర్మన్ లక్ష్మారెడ్డి, వంగాల మల్లారెడ్డి, మేడ శ్రీనివాస్, చెంచారపు బుచ్చిరెడ్డి, కౌన్సిలర్ అరవింద్, మార్కెట్ మాజీ చైర్మన్ రవీందర్ రెడ్డి, చిర్రా హన్మంతరెడ్డి, గొలుసుల దుర్గేష్ ఉన్నారు.

## రాజ్యాంగాన్ని మార్చేందుకు

# కుట్రలు చేస్తున్నారు

- భువనగిరి కోటపై ఎర్ర జెండా ఎగరాలి
- పార్లమెంట్ ఎన్నికల సీపీఎం మండల ఇంచార్జి ధర్మభిక్షం

**జనగామ, మన చౌరాస్తా :** భారత రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర చేస్తున్న బీజేపీ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని నర్మెట, తరిగొప్పుల సీపీఎం ఇంచార్జి ధర్మభిక్షం అన్నారు.డ సీపీఎం అభ్యర్థిగా బరిలో ఉన్న ఎం.డి జహంగీర్ ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పోరాటల అడ్డా భువనగిరి కోటపై ఎర్ర జెండా ఎగురావేయాలని కోరారు. గురువారం రోజున నర్మెట పట్టణంలో మండల కార్యదర్శి ప్రజ్ఞపురం నర్సింహులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ధర్మభిక్షం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశం అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో ఉన్న ఈ సమయంలో పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. దేశంలో భారత రాజ్యాంగాన్ని సంపూర్ణంగా మార్చి, ఆ స్థానంలో మనుధర్మాన్ని తిసుకోచ్చి ఫ్యూడల్ పద్ధతులు ప్రవేశ పెట్టడం కోసం బీజేపీ చూస్తోందన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీపీఎం నాయకులు కొన్నే సిద్దులు, ముక్కర మల్లేష్, రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.





## ఎండిన పంటలకు

# నష్టపరిహారం ఇవ్వాలి

## సీపీఎం జిల్లా కార్యదర్శి కనకా రెడ్డి

**బచ్చన్నపేట, మన చౌరస్తా :** జిల్లాలో ఎండిపోయిన వరి పంటకు ఎకరానికి రూ.30 వేల నష్టపరిహారం అందించాలని సీపీఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గురువారం బచ్చన్నపేట సీపీఎం కార్యాలయంలో శాఖ కార్యదర్శులు మండల కమిటీ సభ్యుల సమావేశం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కనకా రెడ్డి హాజరై మాట్లాడుతూ జిల్లాలో యాసంగి పంటలు ఇప్పటికే 40 శాతం వరకు నిరందక ఎండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పండించిన ధాన్యాన్ని మార్కెట్ కు తరలిస్తే తేమ పేరుతో ధాన్యం వ్యాపారులు మద్దతు ధర ఇవ్వకుండా దోపిడీ చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా అన్ని గ్రామాలలో దాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రభుత్వం తగిన మద్దతు ధరతో పాటు 500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, మండల కమిటీ సభ్యులు రామగళ్ల అశోక్, బైరగోని బలరాం, తడేం రాములు, పర్వతం నర్సింహులు, బాలరాజు, అమ్మరాజు నర్సింహులు పాల్గొన్నారు.




## పూలే మార్గం

# అనుసరణీయం

## టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ రావు

**జనగామ, మన చౌరాస్తా :** అంతరాలు లేని సమాజనిర్మాణానికి ఆడ, మగ తేడా లేకుండా అందరికీ సమానమైన విద్య అందించినప్పుడు మాత్రమే సాధ్యమౌతుందని, సమాజంలో వెలుగులు నింపిన సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే మార్గమే అనుసరణీయమని టీఎస్ యూటీఎఫ్ జనగామ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ రావు అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని జనగామ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస రావు అధ్యక్షతన జరిగింది. ముందుగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ .. చదువు కొందరికే పరిమితమై, నిరాదరణకు గురైన జాతులను తట్టిలేపి చదువు ద్వారా మాత్రమే అసమానతల నుంచి బయట పడతామని తెలిపి బ్రిటీషు వారిని సైతం ఒప్పించి పాఠశాలలను ఏర్పాటు చేయించిన ఘనత పూలేదే అన్నారు. తన భార్య అయిన సావిత్రి భాయ్ పూలే కు విద్యనేర్పి మరెందరో మహిళలకు విద్య నేర్పుటలో సహకరించారన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస రావు మాట్లాడుతూ అనేక ఛీత్కారాలను ఎదుర్కొని సమాజంలో వెలివేయబడ్డ వారి కోసం నిరంతరం పరితపించి వారి జీవితాలలో వెలుగులు నింపిన నిత్య కృషీవలుడని పూలే అన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్రీహరి, వివిధ మండలాల బాధ్యులు కనకయ్య, జంపయ్య, గోవర్ధన్ రెడ్డి, రవీందర్, దామోదర్‌రెడ్డి, వనం నర్సింహులు పాల్గొన్నారు.



# విస్తృతస్థాయి సమావేశానికి తరలిన బీజేపీ నాయకులు

**బచ్చన్నపేట, మన చౌరస్తా :** భువనగిరిలో జరిగిన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి బీజేపీ మండల అధ్యక్షుడు చిమ్ముల నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలం నుంచి నాయకులు బయలుదేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈసారి కూడా దేశంలో మరొకసారి బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ తీసుకువస్తున్న పథకాలను చూసి ప్రజలే భారీ మెజార్టీతో పార్టీని అధికారంలో తీసుకొస్తారని అన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నవీన్, జలెందర్, మండల నాయకులు అంబాల రాములు గౌడ్, పులి రాజు, ఎల్లయ్య, ఎలికట్టే సత్యనారాయణ, ప్రణయ్ పాల్గొన్నారు.



# బెంగళూరు చిత్తు

- 197 టార్గెట్ ఊదేసిన ముంబై
- 15.3 ఓవర్లలోనే చేధన
- 7 వికెట్లతో తేడాతో ఘన విజయం
- దంచికొట్టిన ఇషాన్, రోహిత్, సూర్య
- ముంబై ఖాతాలో వరుసగా రెండో విక్టరీ
- డీకే, డుప్లెసిస్, పటిదార్ శ్రమ వృథా

**మన చౌరాస్తా, క్రీడా విభాగం :**

ఒక్క మూమెంట్ చాలు జట్టు తిరిగి పుంజుకోవడానికి. తాజా ఐపీఎల్ లో ముంబై ఇండియన్స్ కు ఆ మూమెంట్ లభించింది. డీల్లీతో జరిగిన మ్యాచ్ లో బోణీ కొట్టిన సంగతి తెలిసిందే. ఇక ఫామ్ లోకి వచ్చిన ముంబై ఇండియన్స్ బెంగళూరును చిత్తు చిత్తుగా ఓడించారు. 197 పరుగుల టార్గెట్ ను 15.3 ఓవర్ల లో 3 వికెట్లు కోల్పోయాయి చేధించారు. 7 వికెట్ల తేడాతో ఘన విజయాన్ని నమోదు చేశారు. టోర్నీలో వరుసగా రెండో విక్టరీని ఖాతాలో వేసుకున్నారు. ఈ మ్యాచ్ లో టాస్ ఓడి మొదటి బ్యాటింగ్ చేసిన బెంగళూరు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 196 పరుగులు చేసింది. డుప్లెసిస్ (61; 40 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లు), రజత్ పటిదార్ (50; 26 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లు) కూడా రాణించారు. చివర్లో దినేశ్ కార్తిక్ (53*; 23 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్స్‌లు) మెరుపులు మెరిపించడంతో ఆర్సీబీ భారీ స్కోర్ చేసింది.

ముంబయి బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా (5/21) ఆకట్టుకున్నాడు. గెరాల్డ్ కొయెట్జీ, ఆకాశ్ మధ్వాల్, శ్రేయస్ గోపాల్ తలో వికెట్ పడగొట్టారు. ఇక భారీ టార్గెట్ బరిలోకి దిగిన ముంబై బ్యాటర్లు ఆడి నుండే విరుచుకుపడ్డారు. ఒకరు తర్వాత మరొకరు అన్నట్టు ఇషాన్ కిషన్ (69: 34 బంతుల్లో 7 ఫోర్లు, 5 సిక్స్‌లు), రోహిత్ శర్మ (38: 24 బంతుల్లో 3 సిక్స్‌లు, 3 ఫోర్లు) సూర్య కుమార్ యాదవ్ (52; 19 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్స్‌లు), హార్ధిక్ పాండ్య (21*; 6 బంతుల్లో 3 సిక్స్‌లు) దంచికొట్టారు. దీంతో 197 పరుగుల టార్గెట్ చాలా చిన్నది గా మారింది. మరో 4.3 ఓవర్లు మిగిలి ఉండగానే 197 పరుగుల భారీ లక్ష్యాన్ని ముంబయి బ్యాటర్లు ఊదేశారు.

## అటు పటిదార్.. ఇటు సూర్య

తాజా ఐపీఎల్ లో ముంబై జట్టు బలహీనంగా కనబడింది. ఆడిన తొలి మూడు మ్యాచ్ ల్లో ఓటమిపాలైంది. స్టార్ బ్యాట్స్ మెన్ సూర్యకుమార్ యాదవ్ లేని లోటు కనబడింది. అయితే సూర్య తిరిగి రావడంతో ఆ జట్టు బ్యాటింగ్ లైనప్ లో బలం పెరిగింది. కానీ ఈ సీజన్ లో ఆడిన తొలి మ్యాచ్ లో (ఢిల్లీతో) సూర్య డకౌట్ అయిన సంగతి తెలిసిందే. నిన్నటి మ్యాచ్ లో మాత్రం ఆకాశమే హద్దుగా చెలరేగి ఆడాడు సూర్య. కేవలం 17 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. పాత సూర్యాభాయ్ కనిపించాడు. ఇక బెంగళూరు జట్టులోనూ ఓ శుభపరిణామం కనబడింది. ఇన్నాళ్లు ఫామ్ లేక బాధపడుతున్న రజత్ పటిదార్ తిరిగి ఫామ్ లోకి వచ్చాడు. 26 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లతో అర్ధ సెంచరీ పూర్తి చేసి టచ్ లో కనిపించాడు.



